# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 100 | శనివారం 28 మార్చి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


## నేటి మాట

పిరికితనం మనిషిని నిర్వీర్యుడ్ని చేస్తుంది, ఆత్మవిశ్వాసం మనిషిని విజయపథం వైపు నడిపిస్తుంది



-స్వామి వివేకానంద

# బీజేపీకి రూ. 6 వేల కోట్ల విరాళాలు మిగతా పార్టీలకు ఎంతంటే?

**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** దేశంలోని రాజకీయ పార్టీలకు కార్పొరేట్ శక్తులకున్న అనుబంధాన్ని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్) విడుదల చేసిన తాజా నివేదిక బట్టబయలు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఎఫ్వై 2025) సంబంధించి రాజకీయ పార్టీలకు అందిన వివరాల ప్రకారం.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి ఏకంగా రూ. 6,074.015 కోట్ల విరాళాలు అందాయి. ఇది గత ఏడాది (రూ. 2,243.947 కోట్లు) తో పోలిస్తే 171 శాతం భారీ వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. మొత్తం 5,522 విరాళాల ద్వారా ఈ మొత్తం సమకూరింది. మరోవైపు.. ప్రధాన ప్రతిపక్షమైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సి) కూడా తన విరాళాలను 84 శాతం పెంచుకుని 2,501 విరాళాల ద్వారా రూ. 517.394 కోట్లను సేకరించింది.

ఈ నివేదికలోని అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, జాతీయ పార్టీలకు అందిన మొత్తం విరాళాలలో బీజేపీ వాటా ఏకంగా 91 శాతంగా ఉండటం. జాతీయ పార్టీలన్నింటికీ కలిపి వచ్చిన సుమారు రూ. 6,648.563 కోట్ల విరాళాలలో ఒక్క బీజేపీయే సింహభాగం కైవసం చేసుకుంది.మిగిలిన నాలుగు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, ఆప్, సిపిఐ(ఎం), ఎన్‌పిఈపి)లు కేవలం రూ. 574 కోట్లు మాత్రమే సేకరించగలిగాయి. అంటే, ఇతర పార్టీలన్నింటి కంటే బీజేపీకి సుమారు 10 రెట్లు ఎక్కువ నిధులు అందాయి. ముఖ్యంగా కార్పొరేట్ విరాళాల విషయంలో బీజేపీ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది.

2 లో

## వాహనదారులకు బిగ్ రిలీఫ్

### పెట్రోల్, డీజిల్‌పై పన్ను తగ్గింపు




2 లో

**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ముడిచమురు లభ్యతపై ఆందోళన నెలకొన్న వేళ.. దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందని, ఫలితంగా రేట్లు పెరుగుతాయన్న ఊహాగానాలు వేగంగా ఊపందుకున్నాయి. గడిచిన మూడురోజుల్లో ఎటుచూసిన పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూ కట్టారు.దేశంలో ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని, మరో రెండునెలలు ఢోకా లేదని కేంద్రం పలుమార్లు చెప్పడంతో.. వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## రూ.217 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్ వెలుగులోకి...

- డిజిజిఐ దాడులతో బయటపడ్డ స్కామ్
- 72 షెల్ కంపెనీల నెట్‌వర్క్ గుర్తింపు
- ఫేక్ లావాదేవీలు రూ.1,472 కోట్లు
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ దుర్వినియోగం
- డిజిటల్ సాక్ష్యాలు స్వాధీనం




2 లో

## కూతురిపట్ల కన్నతండ్రి దారుణం నోటిలో గుడ్డలు కుక్కి, కాళ్లు చేతులు కట్టేసి!

- ప్రియురాలితో కలిసి పన్నిన కుట్ర
- మభ్యపెట్టి ఇంటికి తీసుకెళ్లిన తండ్రి
- కిరాతకంగా హత్య చేసిన విధానం
- తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన
- నిందితుల అరెస్ట్, ప్రజల ఆగ్రహం



2 లో

## అయోధ్యలో అద్భుతం ఆవిష్కృతం



2 లో

**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీరామనవమి పర్వదినాన అత్యంత కీలకమైన 'సూర్య తిలకం' ఘట్టం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు ఆవిష్కృతమైంది. దాదాపు 4 నిమిషాల పాటు రామ్ లల్లా విగ్రహం నుదుటన తిలకంలా సూర్యకిరణాలు పడటంతో భక్తులు ఆనందంతో పరవశింపోయారు.

## ఘనంగా జగధబిరాముడి కళ్యాణం

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ దంపతులు



**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** భద్రాద్రిలో శ్రీ సీతారాములవారి కల్యాణోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రోచ్చారణ నడుమ సాగుతోన్న రాములోరి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు భారీగా హాజరయ్యారు. ఆద్యంతం శ్రీరామ నామంతో భద్రగిరి మారుమ్రోగుతోంది. మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించగా.... ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళా శోభితమైన కళ్యాణ మండపంలో నిర్వహించిన రామయ్య కళ్యాణం చూసి భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు.

కాగా.. సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా భద్రాద్రికి విచ్చేశారు. స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దంపతులు, దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ సీఎం వెంట వచ్చారు. అనంతరం మండపంలోని భక్తులకు దేవస్థానం పండితులు కల్యాణ ప్రాసస్థ్యం ను వివరించారు. తొలుత భద్రాచలంలో రూ.351 కోట్ల అభివృద్ధిపనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. భద్రాద్రి రామాలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మ వారిని ఆసీనులను చేశారు. ప్రవరణ, మోక్షబంధనం, యజ్ఞోపవీతం, వర పూజ, స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించి మధుపర్కాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం వరుడైన రామయ్యకు, చింతాకు పతకం వధువు సీతమ్మకు,శ్రీరామమాడను లక్ష్మణ స్వామికి అలంకరింపజేశారు. సరిగ్గా 12 గంటలకు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు.

## అమెరికా డాలర్‌పై ఇక ట్రంప్ సంతకం..

- 165 ఏళ్ల సంప్రదాయానికి ముగింపు
- అమెరికా కరెన్సీలో చారిత్రాత్మక మార్పు
- మొదట 100 డాలర్ల నోట్లపై అమలు
- జూన్ నుంచి కొత్త నోట్ల ముద్రణ
- దశలవారీగా అన్ని నోట్లకు విస్తరణ
- ట్రంప్ బంగారు స్మారక నాణెం విడుదల




2 లో

# కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్

## ఏప్రిల్ 25న పార్టీ ఆవిష్కరణ

- మునీరాబాద్‌లో భారీ సభ ఏర్పాట్లు
- ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ
- 20 ఎకరాల్లో భారీ మీటింగ్ ప్లాన్
- సోషల్ మీడియాలో అప్డేట్స్ ఇస్తామని హామీ
- ప్రజల సలహాలకు స్వాగతం
- మహిళా సాధికారతకు ప్రాధాన్యం
- జయశంకర్ మార్గంలో పార్టీ
- ఎన్నికల పోటీపై తర్వాత క్లారిటీ



న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ గడ్డపై మరో కొత్త పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధం అయింది. ఎప్పటి నుంచో పార్టీ పెట్టనున్నట్లు తెలిపిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత .. తాజాగా దానికి సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు. పార్టీ ఆవిర్భావం, జెండా, అజెండా, విధి విధానాలను ఏప్రిల్ 25వ తేదీన వెల్లడిస్తామని.. తాజాగా కవిత స్పష్టం చేశారు. ఏప్రిల్ 25వ తేదీన మంచి ముహూర్తం ఉందని.. అందుకే ఆ రోజున పార్టీని ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు చెప్పిన కల్వకుంట్ల కవిత.. తన సొంత రాజకీయ పార్టీపై తాజాగా నిజామాబాద్ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక ప్రకటన చేశారు.

ఇక తన పార్టీని ఎక్కడ ప్రారంభించేది అనే విషయాన్ని కూడా కల్వకుంట్ల కవిత వెల్లడించారు. హైదరాబాద్ నగర శివారులోని మేడ్చల్ జిల్లా మునీరాబాద్ గ్రామంలోని అద్వయ కన్వెన్షన్ హాల్‌లో భారీ సభను ఏర్పాటు చేసి ముహూర్తం ప్రకారం ఉదయం 10 గంటలకు పార్టీ ఆవిష్కరణ, జెండా విడుదల చేయనున్నట్లు కవిత స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నంబర్ 6 వద్ద ఉన్న 20 ఎకరాల భారీ స్థలంలో ఈ సభను నిర్వహించనున్నట్లు కవిత స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పార్టీ ఏర్పాటుకు సంబంధించి.. ఏప్రిల్ 25వ తేదీ లోపు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇక తాము ఎవరి నుంచైనా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన వాట్సాప్ నంబర్‌ను కూడా త్వరలోనే ఇస్తామని వెల్లడించారు. ఇక తమ పార్టీ ఆవిర్భావ సభకు నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కవిత విజ్ఞప్తి చేశారు.

మిగతాది 2 లో..

## విద్యార్థులకు తీపికబురు

### 'సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్' మెనూ ఖరారు!



2 లో

**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. గతంలో ప్రకటించిన విధంగా 'సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్' అమలుకు సంబంధించి అధికారులు తాజాగా కసరత్తు పూర్తి చేసి మెనూను కూడా సిద్ధం చేశారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం బలవర్ధకమైన అల్పాహారం అందనుంది.

## నేడే ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం


- నేడే ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు
- పునర్వ్యవస్థీకరణ చట్టంపై కీలక చర్చ
- "అమరావతి" పదంపై సవరణ ప్రతిపాదన
- రాజధాని అంశంపై విస్తృత చర్చలు




2 లో

## ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్-2047

### రంగంలోకి 17 అంతర్జాతీయ, జాతీయ ఏజెన్సీలు!



2 లో

**న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్):** ఫ్యూచర్ సిటీ ఏరియాకు సమగ్ర మాస్టర్ ప్లాన్-2047 రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది.

# అమెరికా డాలర్‌పై ఇక ట్రంప్ సంతకం.. 165 ఏళ్ల నాటి సంప్రదాయానికి స్వస్తి!



న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): అమెరికా కరెన్సీ చరిత్రలో అరుదైన పరిణామం చోటుచేసుకోబోతోంది. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ 250వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, కొత్తగా ముద్రించే అన్ని యూఎస్ డాలర్ నోట్లపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం ఉండబోతోందని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటించింది. సాధారణంగా అమెరికా కరెన్సీ నోట్లపై 'ట్రెజరర్ ఆఫ్ ది యునైటెడ్ స్టేట్స్' సంతకం ఉంటుంది. 1861 నుంచి అంటే గత 165 ఏళ్లుగా ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి ట్రెజరర్ సంతకం స్థానంలో నేరుగా దేశాధ్యక్షుడి సంతకాన్ని ముద్రించాలని ట్రంప్ సర్కారు నిర్ణయించింది. ఓ సిట్టింగ్ ప్రెసిడెంట్ సంతకం కరెన్సీ నోట్లపై రావడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి.

జూన్ నుంచి కొత్త 100 డాలర్ల నోట్లు..

మొదటగా 100 డాలర్ల నోట్లపై అధ్యక్షుడు ట్రంప్, ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ సంతకాలను ముద్రించనున్నారు. ఈ కొత్త నోట్ల ముద్రణ ఈ ఏడాది జూన్ నెలలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత దశలవారీగా మిగిలిన అన్ని రకాల డాలర్ నోట్లపై కూడా ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. అమెరికా సాధించిన ఆర్థిక పురోగతిని, చారిత్రాత్మక విజయాలను గౌరవించుకోవడానికి అధ్యక్షుడి పేరు కరెన్సీపై ఉండటం సరైన పద్ధతి అని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. అదేవిధంగా కరెన్సీ నోట్లతో పాటు జూలై 4న జరగనున్న వేడుకల కోసం ట్రంప్ ముఖచిత్రంతో కూడిన 24 క్యారెట్ల బంగారు స్మారక నాణేన్ని కూడా విడుదల చేయాలని ఫెడరల్ ఆర్ట్స్ కమిషన్ ఇప్పటికే ఆమోదం తెలిపింది.

## విద్యార్థులకు తీపికబురు.. 'సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్' మెనూ ఖరారు!

మొదటి పేజీ తరువాయి

రూ.720 కోట్ల భారీ కేటాయింపు: ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించడంతో పాటు, పేద విద్యార్థులలో పోషకాహార లోపాన్ని నివారించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏడాదికి రూ.720 కోట్లను కేటాయించింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. అయితే, విద్యార్థులకు బోర్ కొట్టకుండా, అదే సమయంలో శక్తినిచ్చేలా చిరుధాన్యాలు, పౌష్టిక పదార్థాలతో కూడిన మెనూను అధికారులు రూపొందించారు.

వీక్లీ మెనూ వివరాలు ఇవే..

సోమవారం: వేడివేడి దోశ, పాలు

మంగళవారం: మిల్లెట్ ఇడ్లీ, రాగి జావ

బుధవారం: పూరీ, పాలు

గురువారం: మిల్లెట్ ఇడ్లీ– రాగి జావ

శుక్రవారం: మిల్లెట్ ఉప్మా/పొంగల్, పాలు


శనివారం: బోండా– రాగి జావ

పిల్లల్లో క్యాల్షియం , ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు వారానికి మూడు రోజులు రాగి జావ, మిగిలిన మూడు రోజులు పాలను మెనూలో చేర్చారు. ముఖ్యంగా చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పిల్లల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పథకం అమలులో ఆహార నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. పాఠశాల యాజమాన్య కమిటీలు, అధికారులు ప్రతిరోజూ ఆహారాన్ని తనిఖీ చేయనున్నారు. పాఠశాల ప్రారంభ సమయానికి ముందే విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని వడ్డించేలా చర్యలు తీసుకోనున్నారు.

# కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ ఏప్రిల్ 25న పార్టీ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో మార్పు కావాలని కోరుకునే వారంతా తనతో కలిసి రావాలని ఆమె కోరారు.



ఈ నేపథ్యంలోనే తమ కొత్త పార్టీలో.. కొత్త తరం నాయకత్వానికి, మరీ ముఖ్యంగా మహిళా సాధికారతకు పెద్దపీట వేయనున్నట్లు కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆశయాలకు అనుగుణంగా.. ప్రొఫెసర్ జయశంకర్ మార్గంలో తమ పార్టీ పనిచేస్తుందని కవిత వెల్లడించారు. ఇక నిజామాబాద్ కోడలిగా పార్టీ ప్రకటనకు సంబంధించిన విషయాన్ని అక్కడ చెప్పానని పేర్కొన్న కవిత.. ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలి అనే విషయంపై పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత క్లారిటీ ఇస్తామని చెప్పారు.

## ఎరువుల కొరతపై కేంద్రం అధికారిక ప్రకటన



న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల (అమెరికా, ఇజ్రాయెల్ వర్సెస్ ఇరాన్) కారణంగా దేశంలో ఎరువుల కొరత ఏర్పడుతుందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, దేశంలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా శుక్రవారం లోక్‌సభలో స్పష్టం చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో అందుబాటులో ఉన్నాయని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. గురువారం అన్ని రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో మాట్లాడి, నిల్వల లభ్యతపై సమన్వయం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ

ముడిసరుకుల దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అదే సమయంలో ఇతర దేశాలతో దీర్ఘకాలిక దిగుమతి ఒప్పందాలు చేసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఇటీవల హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఇతర మంత్రులతో కూడిన మంత్రుల బృందం సమావేశమై ఎరువుల సరఫరాపై సమీక్షించింది. తాజా పరిస్థితుల వల్ల ఉత్పత్తిపై 0.6 నుంచి 0.9 మిలియన్ టన్నుల మేర ప్రభావం పడే అవకాశం ఉండటంతో, మొరాకో వంటి దేశాల నుంచి అదనంగా దిగుమతులు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

అలాగే హార్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడటం, సహజ వాయువు ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయని 'ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' డైరెక్టర్ జనరల్ సురేష్ కుమార్ చౌదరి తెలిపారు. ఎరువుల వినియోగంలో ప్రపంచంలో రెండో స్థానంలో, ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉన్న భారత్‌కు ఈ పరిస్థితులు సవాల్‌గా మారినప్పటికీ.. ప్రభుత్వం, పరిశ్రమల మధ్య ఉన్న పటిష్ట సమన్వయంతో ఈ సమస్యను విజయవంతంగా అధిగమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్-2047

## రంగంలోకి 17 అంతర్జాతీయ, జాతీయ ఏజెన్సీలు!

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఫ్యూచర్ సిటీ ఏరియాకు సమగ్ర మాస్టర్ ప్లాన్–2047 రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది. అందు కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ జారీ చేసిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ద్వారా 17 జాతీయ, అంతర్జాతీయ ఏజెన్సీలు ముందుకొచ్చాయి. వీటిలో ఏడు అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయి.

ఐదుగురితో ఎవాల్యుయేషన్ కమిటీ..

ఫ్యూచర్ సిటీ మాస్టర్–2047 రూపొందించడానికి ఏజెన్సీని ఫైనల్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో ఎవాల్యుయేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా ఎఫ్సీడీఏ కమిషనర్, సభ్యులుగా డీటీసీపీ డైరెక్టర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్/జాయింట్ సెక్రటరీ, జేఎన్ఏఎఫ్ఏయూ ప్రొఫెసర్ ఎస్.కుమార్ ఉన్నారు. ఈ కమిటీ ఆర్ఎఫ్పీలో నిర్దేశించిన నిబంధనలు, మూల్యాంకన ప్రమాణాలకు అనుగుణంగా, బిడ్డర్లు సమర్పించిన సాంకేతిక అర్హతలు, సంబంధిత అనుభవం, మాస్టర్ ప్లాన్ రూపొందించే విధానం, పద్ధతి, అలాగే ఆర్థిక ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత కన్సల్టెన్సీని ఫైనల్ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. వచ్చే నెల 15 లోపు మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేయడానికి అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

# నేడే ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు ప్రత్యేక సమావేశానికి సిద్ధమవుతోంది. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగనుంది. ఈ ప్రత్యేక సమావేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 సెక్షన్ 5 లోని సవరణపై చర్చ జరుగుతుంది. సబ్ సెక్షన్‌లోని "అమరావతి" అనే పదాన్ని "ఎట్ అమరావతి" గా మార్చే తీర్మానం ప్రవేశపెట్టబడనుంది. సభలో దీన్ని ముందుగా ప్రవేశపెట్టిన తర్వాత, నాలుగు గంటల పాటు సభ్యుల చర్చ జరుగుతుంది. చర్చ ప్రధానంగా రాష్ట్ర విభజన, ప్రత్యేక పరిస్థితులు, అమరావతి రాజధాని ఏర్పాటు, తర్వాత మూడు రాజధానులు ఏర్పాటు వంటి అంశాలపై కేంద్రీయ హస్తాక్షేపం కోసం ఉంటుంది. తీర్మానం ఆమోదించబడిన వెంటనే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాన్ని కేంద్రానికి పంపనుంది. ఈ నిర్ణయం రాష్ట్ర రాజధాని అమరావతి పై కేంద్రాన్ని నడిపించే చట్టబద్ధ మార్పులో కీలకమైనది. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, రాజధాని నిర్మాణ విధానంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

## సముద్రంలో కిలోమీటర్ల మేర పేరుకున్న చమురు తెట్టు ప్రాణాలు కోల్పోతున్న జలచరాలు

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): గల్ఫ్ ఆఫ్ మెక్సికో లో సముద్రంపై 600 కిలోమీటర్ల మేర భారీ చమురు తెట్టు ఏర్పడింది. మెక్సికన్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ చమురు తెట్టువల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు వ్యాపించడం, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడంవల్ల ఈ ముప్పు సంభవించిందని చెప్పారు.

ఐదు నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని తూర్పు రాష్ట్రమైన వెరాక్రూజ్‌లో ముడి చమురు సహజంగా ఊరే ఒక పైప్‌లైన్ పగిలిపోయింది. ఆ పైప్‌లైన్ నుంచి లీకైన చమురు పాంటెపెక్ నది, టబాస్కో దక్షిణ రాష్ట్రాలలోని 200 కిలోమీటర్ల తీరప్రాంతంతో సహా 600 కిలోమీటర్ల మేర వ్యాపించింది. కాంపెచే బేలో ఉన్న మరో సహజ చమురు ఊట కూడా సముద్రతీరంలో వ్యాపించింది. ఇప్పటికీ అందులో నుంచి చమురు లీక్ అవుతున్నది.

నెల రోజులుగా ఈ రెండు సహజ చమురు ఊటల నుంచి పెద్ద మొత్తంలో కలుషితాలు వెలువడుతున్నాయి. మరోవైపు మూడు నెలల క్రితం గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో చమురు నౌక బోల్తా పడటంతో సముద్రంలో చమురు లీక్ అయ్యిందని అధికారులు తెలిపారు. దానివల్ల వందల సంఖ్యలో సముద్ర తాబేళ్లు, చేపలతో సహా వివిధ జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వరుణుడి చల్లని కబురు.. రాబోయే 3 రోజులు జల్లులే జల్లులు!



న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): వేసవి తాపంతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది.

తెలంగాణ వాతావరణ నివేదిక..

మరాత్వాడ నుంచి కర్ణాటక తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షం పడే సమయంలో గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని సూచించింది. రానున్న రెండు రోజులు పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉన్నప్పటికీ, ఆ తదుపరి నాలుగు రోజుల్లో మాత్రం సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఎండలు పెరిగే అవకాశం ఉందని వివరించింది.

ఆంధ్రప్రదేశ్ వాతావరణ నివేదిక..

దిగువ ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ, నైరుతి దిశల నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో ఏపీ, యానాంలో రాబోయే మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడే ఛాన్స్ ఉంది. శుక్రవారం వాతావరణం పొడిగా ఉన్నా, ఆ తర్వాత రెండు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల సమయంలో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. కోస్తాంధ్ర, యానాంలో రాబోయే రెండు రోజులు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదు, కానీ ఆ తర్వాత 3 రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని, రాయలసీమలో మాత్రం వచ్చే 5 రోజుల పాటు ఉష్ణోగ్రతలు నిలకడగానే ఉంటాయని వివరించింది.

## భర్తను చంపి ఇంటి ముందే పూడ్చిపెట్టిన భార్య



న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): అనంతపురం జిల్లా(లో దారుణం జరిగింది. భర్తను చంపి ఇంటి ముందే భార్య హనుమంతును పూడ్చిపెట్టింది. కల్యాణదుర్గం మండలం పాతచెరువులో నాలుగు నెలలక్రితం ఈ ఘటన జరిగింది. అయితే తల్లి, కూతురు మధ్య గొడవ జరగడంతో ఈ హత్య వెలుగులోకి వచ్చింది. దీంతో తల్లి సుకన్య పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. భర్త మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టంకు తరలించే ప్రక్రియ చేపట్టారు. ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అయోధ్యలో అద్భుతం ఆవిష్కృతం.. రామ్‌లాల్లా నుదుటిపై సూర్య తిలకం ప్రత్యక్షం

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీరామనవమి పర్వదినాన అత్యంత కీలకమైన 'సూర్య తిలకం' ఘట్టం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు ఆవిష్కృతమైంది. దాదాపు 4 నిమిషాల పాటు రామ్ లల్లా విగ్రహం నుదుటన తిలకంలా సూర్యకిరణాలు పడటంతో భక్తులు ఆనందంతో పరవశించిపోయారు.

మరోవైపు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ట్రస్ట్ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ స్లాట్లలో దర్శనాలకు అనుమతిస్తున్నారు. తెల్లవారుజామున 4.30కి గంటలకు మంగళ హారతి క్రతువు ముగియగా, రాత్రి 9.30కి శయన ఆరతి నిర్వహించారు. రామనవమి సందర్భంగా అయోధ్యకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం నగరం అంతటా భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి సూర్య తిలకం, ప్రధాన పూజా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు.

# వాహనదారులకు బిగ్ రిలీఫ్.. పెట్రోల్, డీజిల్‌పై పన్ను తగ్గింపు

మొదటి పేజీ తరువాయి

తాజాగా.. వాహనదారులకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. పెట్రోల్, డీజిల్ పై అదనపు ఎక్సైజ్ డ్యూటీని భారీగా తగ్గించింది. పెట్రోల్ పై రూ.13 ఉన్న ఎక్సైజ్ డ్యూటీని రూ.3కు తగ్గించినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ ప్రకటించింది. అలాగే డీజిల్ పై ఉన్న రూ.10 ఎక్సైజ్ డ్యూటీని పూర్తిగా ఎత్తివేసింది. అయితే దీనివల్ల పెట్రోల్, డీజిల్ రేట్లలో ఎలాంటి మార్పు ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన ఊరట ప్రస్తుతం ఆయిల్ కంపెనీల వరకే పరిమితమైంది.

ఇరాన్‌పై యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలో కీలకమైన 'హార్ముజ్ జలసంధి' దిగ్బంధానికి గురయ్యే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్త చమురు సరఫరాలో ఐదవ వంతు ఈ మార్గం గుండానే సాగుతుంది. భారత్ తన చమురు దిగుమతుల్లో సుమారు 40 నుంచి 50 శాతం ఈ మార్గం నుండే పొందుతోంది. దీనివల్ల దేశంలో పెట్రో ధరలు ఆకాశాన్నంటకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యుద్ధం కారణంగా గ్యాస్ మరియు చమురు కొరత ఏర్పడుతుందనే వార్తలను ప్రభుత్వం కొట్టిపారేసింది. ప్రస్తుతం దేశంలో 60 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని మరోమారు తెలిపింది. 30 రోజులకు సరిపడా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా అందుబాటులో ఉందని చెప్పింది. కొరత ఏర్పడుతుందనే ప్రచారాన్ని నమ్మి భయంతో అనవసరంగా స్టాక్ చేసుకోవద్దని, అటువంటి వార్తలు కావాలని చేస్తున్న దుష్ప్రచారం అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రూ.217 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్ వెలుగులోకి.. నగరంలో డిజిజిఐ అధికారుల దాడులు

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) అధికారులు భారీ జీఎస్‌టి కుంభకోణాన్ని బయటపెట్టారు. హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ దందాపై పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన అధికారులు, ఏకంగా రూ.217 కోట్ల మేర పన్ను ఎగవేసినట్లుగా జరిగినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న సుమారు 72 షెల్ కంపెనీల నెట్‌వర్క్ విచారణలో బట్టబయలైంది. ఎలాంటి ఎటువంటి వస్తువుల సరఫరా, సర్వీసు లేకుండా కేవలం ఫేక్ డాక్యుమెంట్లతో రూ.1,472 కోట్ల విలువైన కృత్రిమ లావాదేవీలను సృష్టించినట్లుగా తెలుస్తోంది.

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ దోపిడీ..

నకిలీ లావాదేవీలతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీని ఎగ్గొట్టడమే కాకుండా, తప్పుడు పద్ధతిలో రూ.217 కోట్ల మేర ఐటీసీని క్లెయిమ్ చేసినట్లుగా దర్యాప్తులో తేలింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయాలతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో డిజిజిఐ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో కీలకమైన డిజిటల్ సాక్ష్యాధారాలు, నకిలీ ఇన్వాయిస్ కాపీలను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ కుంభకోణానికి సంబంధించి మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## హాస్టల్ గదిలో ఉరేసుకుని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): హాస్టల్ గదిలో ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా, నందిగూడెం మండలం, శ్రీరంగపురం గ్రామానికి చెందిన కందిమల్ల నాగేశ్వర్ రావుకు సాయి(20) అనే కుమారుడు ఉన్నాడు. కాగా, సాయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని దివ్య హాస్టల్‌లో ఉంటూ గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం హాస్టల్ గదిలోని రూమ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# కూతురిపట్ల కన్నతండ్రి దారుణం

న్యూస్ డెస్క్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ప్రియురాలితో కలిసి కన్నకూతురిని కడతేర్చాడో కర్కోటక తండ్రి. ఈ దారుణ ఘటన మార్కాపురం జిల్లా త్రిపురాంతకంలో చోటుచేసుకుంది. బాలిక తండ్రి శివారెడ్డికి.. బాజీబీ అనే మరో మహిళతో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్నాళ్లుగా ఈ సంబంధం కొనసాగుతోంది. వీరిద్దరి గురించి కూతురు తులసివందనకు తెలిసింది. దీంతో కూతురు తన అక్రమ సంబంధాన్ని భార్య ఈశ్వరమ్మకు ఎక్కడ చెప్తుందోనని ప్రియురాలితో కలిసి దారుణంగా హతమార్చాడు. బాలికను మభ్యపెట్టి బాజీబీ ఇంటికి తీసుకెళ్లిన శివారెడ్డి.. నోటిలో గుడ్డలు కుక్కి, కాళ్లు, చేతులు కట్టేసి, మెడకు ఇనుప తీగను బిగించి అతి కిరాతకంగా హతమార్చాడు. కూతురు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లి ఈశ్వరమ్మ.. శివారెడ్డిపై అనుమానంతో బాజీబీ ఇంటికి వెళ్లింది. అక్కడ కూతురు చనిపోయి కనిపించడంతో కన్నీరుమున్నీరై.. పోలీసుల్ని ఆశ్రయించింది. కన్నకూతురిని నిర్దాక్షిణ్యంగా చంపేసిన శివారెడ్డి, బాజీబీలను పోలీసులు అరెస్ట్ చేశారు. శివారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్తుండగా.. బాలిక బంధువులు అడ్డుకుని చితకబాదారు. చిన్నపిల్లని చంపడానికి మనసెలా వచ్చిందంటూ దుమ్మెత్తిపోశారు. పోలీసులు వారిని వారించి.. శివారెడ్డిని జైలుకు

### బీజేపీకి రూ. 6 వేల కోట్ల విరాళాలు.. మిగతా పార్టీలకు ఎంతంటే?

మొదటి పేజీ తరువాయి

బీజేపీకి అందిన రూ. 5,717 కోట్ల కార్పొరేట్ విరాళాలు, ఇతర జాతీయ పార్టీల కార్పొరేట్ విరాళాల మొత్తం కంటే 13 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ రద్దు తర్వాత, ఎలక్టోరల్ ట్రస్ట్‌ల ద్వారా నిధులు మళ్లడం, ఎన్నికల సంవత్సరం కావడం వల్ల విరాళాల ప్రవాహం ఈ స్థాయిలో పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

కేవలం రూ. 20,000 పైబడిన విరాళాలనే పరిగణనలోకి తీసుకుంటేనే పరిస్థితి ఇలా ఉంటే, చిన్న విరాళాలు, సభ్యత్వ రుసుములు మరియు ఇతర ఆదాయ మార్గాలను కలిపితే బీజేపీ మొత్తం ఆదాయం రూ. 6,769 కోట్ల మార్కును దాటినట్లు తెలుస్తోంది. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన కంట్రిబ్యూషన్ రిపోర్టుల ఆధారంగా ఏడీఆర్ రూపొందించిన ఈ నివేదిక, భారత రాజకీయాల్లో ధనబలం ఏ స్థాయిలో కేంద్రీకృతమై ఉందో స్పష్టం చేస్తోంది.

# ధర్మపురంలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**-పదో వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు**





మోత్కూర్ మార్చ్27(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపురంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. పదో వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు.సీతారాముల కళ్యాణోత్సవ వేడుకను అర్చకులు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.కళ్యాణం అనంతరం కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు ప్రత్యేక బందోబస్తు నిర్వహించరు.ఈ కార్యక్రమంలో ధర్మపురం గ్రామస్తులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న 2వార్డు కౌన్సిలర్ కుర్మిళ్ల ప్రమీల 7వార్డు కౌన్సిలర్ ఘనగాని శైలజ 8పన్నాల శ్రీవిద్య 11వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న 12 వార్డు కౌన్సిలర్ మెంట రమణ మరియు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ మోత్కూర్ బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శివ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు.. 25 ఖరీదైన ఫోన్లు స్వాధీనం



వికారాబాద్, 27 మార్చి (క్రాంతి న్యూస్): వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఖరీదైన సెల్ ఫోన్లు దొంగిలిస్తున్న ముఠాను జిల్లా సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా సుమారు రూ.3.75 లక్షల విలువైన 25 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో పెరుగుతున్న సెల్ ఫోన్ దొంగతనాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. వికారాబాద్, బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను ఆధారంగా తీసుకుని సీసీటీవీ ఫుటేజ్, టెక్నికల్ వివరాలను విశ్లేషించిన పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన కె. రవి అలియాస్ గౌరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు మరో ఐదుగురు పెద్దలు, ముగ్గురు మైనర్ బాలురతో కలిసి రద్దీ మార్కెట్ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. ముఠా సభ్యులు ఆటోలు, బైక్‌లపై తిరుగుతూ, కూరగాయలు కొనుగోలు చేస్తున్న సమయంలో అప్రమత్తంగా లేని ప్రజల సెల్ ఫోన్లను మైనర్ల ద్వారా దొంగిలించేవారని వెల్లడైంది. అనంతరం ఆధారాలు లేకుండా ఉండేందుకు ఫోన్లను పరస్పరం మార్చుకునేవారు. పోలీసులు నిందితులు అద్దెకు తీసుకున్న నివాసంలో సోదాలు నిర్వహించి మొత్తం 25 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కె. రవి (అలియాస్ గౌరి), బి. మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్, సంపంగి తిరుపతి లను నిందితులుగా గుర్తించారు. ఈ సందర్భంగా సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ, రద్దీ ప్రదేశాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఖరీదైన మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సెల్ ఫోన్ దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకుంటాము" అని హెచ్చరించారు. ఈ ముఠా పట్టుబడటంలో కీలక పాత్ర పోషించిన సీసీఎస్ మరియు వికారాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆయన అభినందించారు. అరెస్టైన నిందితులపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు.

# చెరువు శిఖరంలో అక్రమ నిర్మాణం రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం



ములుగు, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం గ్రామంలో ఎస్టీ హాస్టల్ వెనుక ఉన్న చెరువు శిఖరంలో అక్రమంగా ఇల్లు నిర్మాణం జరుగుతున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. చెరువు పరిరక్షిత ప్రాంతంలోనే గోడలు కట్టి నిర్మాణం చేపడుతుండటంపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు:** ఈ విషయంపై రెవెన్యూ శాఖ అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాకతీయ ప్రతినిధి ఎమ్మార్వోను సంప్రదించగా "విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం" అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే, వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపించిన తరువాత అధికారులు కేవలం స్థల పరిశీలనకే పరిమితమయ్యారని గ్రామస్థులు చెబుతున్నారు.

**విభిన్న ప్రకటనలు:** రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)ను సంప్రదించగా "గోడలు, దర్వాజా తొలగించాం" అని తెలిపినా, స్థలంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ద్వంద్వ వైఖరిపై ప్రశ్నలు**: ప్రభుత్వ భూముల్లో లేదా ఆర్టీసీ డిపో ప్రాంతాల్లో ఇసుక తీయాలంటే కఠిన అనుమతులు అవసరం అవుతుండగా, చెరువుల వంటి ప్రజా వనరుల్లో అక్రమ నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఇలాంటి పనులు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**తక్షణ చర్యల కోసం డిమాండ్:** చెరువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పాపిరెడ్డి నగర్ లో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి, 27 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీరామ నవమి సందర్భంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం లో జరిగిన శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఆలయ సభ్యులతో కలిసి సీతారాముల వారి కల్యాణాన్ని తిలకించి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆ సీతారాముల వారి చల్లని చూపులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాతో ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాయంపేట(హ)లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



గీసుకొండ, 27 మార్చి (క్రాంతి న్యూస్): శాయంపేట(హ) గ్రామం స్టేషన్‌లో గల శ్రీ సువర్చాలా ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు వరంగల్ కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్ రాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, ఉప సర్పంచ్ ఊరుగొండ అనిత మురళి, ఆలయ ఆర్చకులు కొండపాక రాంమూర్తి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్, వార్డ్ సభ్యులు గాలి అనిల్, కొంగర సారిబాబు, సుధమళ్ళ పవన్, తాళ్లపెల్లి చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ కాగిత బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ జూల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు దాడి శివ, నీరటి కుమారస్వామి, ముంత ప్రకాశ్, పొక్కుల సదానందం, అల్లం సుమన్, దార సిద్దు, ఊరుగొండ కృష్ణ, ఊరుగొండ శ్రీను, గాలి మహేష్, ఇంచార్జ్ కారోబార్ అట్ల కట్టమల్లు మరియు గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# గుండుమాల్‌లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





గుండుమాల్, 27 మార్చి (క్రాంతి న్యూస్): నారాయణపేట్ జిల్లా గుండుమాల్ మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పచ్చని పందిరి కింద పూజారి మంత్రోచ్చరణ భక్తులకు కనువిందు చేసింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు, పెద్దలు, సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులు అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు.

# నేడు ఎమ్ఎస్ఎమ్ఈ పథకాల గురించి అవగాహన సదస్సు

నారాయణపేట, 27 మార్చి (క్రాంతి న్యూస్): గుండుమాల్ మండల కేంద్రంలో శనివారం రోజున న భారత ప్రభుత్వం. ఎమ్.ఎస్.ఎమ్. ఈ. మంత్రిత్వశాఖ వారి ఆధ్వర్యంలో గుండుమాల్ మండల కేంద్రంలో నిరుద్యోగ యువత కు ఎమ్. ఎస్. ఎమ్. ఈ. పథకాల గురించి అవగాహన కల్పించబడును. ఈ కార్యక్రములో, కేంద్ర మరియు తెలంగాణ రాష్ట్ర పథకముల గురించి బిజినెస్ ప్రారంభం కొరకు కావలసిన డాక్యుమెంట్స్ లోన్ గురించి , మార్కెటింగ్ , మరియు ఇతర సంబందిత విషయములు తెలుపడును. రైతు వేదిక నందు 10:00 గంటలనుండి ఈ కార్యక్రములో జిల్లా అధికారులు, బ్యాంక్ మరియు ఎం.ఎస్.ఎం. ఈ. అధికారులు పాల్గో నెదరు .యువతి యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.

# వివేకానంద నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



కూకట్పల్లి, 27 మార్చి (క్రాంతి న్యూస్): కూకట్పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యములో కూకట్పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో మరియు వివేకానంద డివిజన్లోని వివిధ ఆలయాల వద్ద శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించగా ఆ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ సీతారామచంద్ర స్వామి వారి చల్లని చూపులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ వేడుకలలో ఆయా ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేరెల్లి గ్రామంలో ఘనంగా శ్రీరాముల కళ్యాణోత్సవం



వికారాబాద్, 27 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ధారూరు మండలం కేరెల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఎంతో వైభవంగా జరిగింది. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో గ్రామ ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముడి ఆశీస్సులు కోరుకున్నారు. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో నిండిపోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్, బీజేపీ నాయకులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సదానంద్ రెడ్డి, ధారూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మమ్మ రాములు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

## మార్కాపురం దుర్ఘటనలో బస్సు డ్రైవర్ అరెస్ట్ క్షతగాత్రులను పరామర్శించిన మంత్రులు



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా రాయవరం పట్టణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పరారీలో ఉన్న బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నెల్లూరు జిల్లా కలిగిరిలో హరికృష్ణ ట్రావెల్స్ నడుపుతున్న హరికృష్ణా రెడ్డి యజమానిగా ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.

బుధవారం లారీ ట్రక్కును బస్సు ఢీ కొన్న ఘటనలో మొత్తం 14 మంది సజీవదహనం కాగా మరో 12 మంది వరకు గాయాలతో ఆసుపత్రుల పాలైన విషయం తెలిసిందే. బస్సు ఘటన జరుగగానే అక్కడి నుంచి పారిపోయిన డ్రైవర్ హరికృష్ణారెడ్డిని శుక్రవారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఏపీ మంత్రులు గొట్టిపాటి రవి, డోలా బాల వీరాంజనేయ స్వామి పరామర్శించారు.

బాధితులు పూర్తిగా కోలుకుని ఇళ్లకు చేరే వరకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రోడ్లు వెడల్పు చేయడంతో వాహనాలు వేగంగా వెళ్తున్నాయని, వాహనాల వేగాన్ని నియంత్రించాలని అభిప్రాయపడ్డారు.

## పోలీసులపై బీరు బాటిల్‌తో దాడి కాల్పుల్లో నిందితుడికి గాయాలు



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): అనంతపురం జిల్లాలో సంచలనం కలిగించిన బాలుడి హత్యకేసులో నిందితుడు పోలీసులపై ఎదురు దాడికి దిగాడు. దీంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడు గాయపడ్డాడు. జిల్లాలో యాడి మండలం కోన ఉప్పలపాడు సమీపంలోని కొండల్లో నిన్న ఏడేళ్ల బావమరిదిని బావ సర్వేశ్‌కుమార్ హత్య చేశాడు.

బాలుడు కనిపించడం లేదని బావ సర్వశ్‌కుమార్‌పై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయగా పోలీసులు అతడిని పట్టుకుని బాలుడి ఆచూకీ కనుగొన్నారు. బాలుడు కొండల్లో రాళ్ల మధ్యన శవమై కనిపించడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. కాగా సీన్ రికన్‌స్ట్రక్షన్ కోసం నిందితుడిని శుక్రవారం కొండ ప్రాంతానికి తీసుకెళ్లగా అక్కడ పడి ఉన్న ఖాళీ బీరు సీసాతో పోలీసులపైకి దాడి చేశాడు.

ఈ దాడిలో సీఐ రామసుబ్బయ్య, కానిస్టేబుల్ వెంకటేష్‌కు గాయలయ్యాయి. అయిన పోలీసులపై దాడి చేస్తుండడంతో పోలీసులు అతడి మోకాళ్లపై కాల్పులు జరుపడంతో నిందితుడు గాయపడ్డాడు. ముగ్గురిని పోలీసులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ పోలీసులను అనంతపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కాగా చికిత్సపొందుతున్న పోలీసులను జిల్లా ఎస్పీ జగదీష్ పరామర్శించారు.

## అతనికి 25 ఆమెకు 34.. కట్ చేస్తే ఆత్మహత్య !



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): టెక్నాలజీని ఎంతవరకూ వాడాలో అంతవరకే వాడాలి. లేదంటే జీవితాలే చితికిపోతాయి. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ లో పరిచయాలు పెంచుకోవడం, దాన్నే ప్రేమనుకుని, కుటుంబాలను మర్చిపోయి ఇష్టానికి ప్రవర్తిస్తున్నారు. తీరా చూస్తే చివరికి చంపేయడాలు, లేదంటే చచ్చిపోవడాలు జరుగుతున్నాయి. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగల్చగా.. ఇద్దరు పిల్లల్ని అనాథలను చేసింది. ఏలూరు జిల్లాలో ఈ విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. పెళ్లై, భర్త పిల్లలున్నా మరో యువకుడి మోజులో పడింది ఆ మహిళ. యర్రమళ్ల గ్రామానికి చెందిన 25 ఏళ్ల చిన మావుళ్లయ్యకు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన రమ(34)తో ఆన్‌లైన్‌లో పరిచయం ఏర్పడింది. రమకు అప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలున్నప్పటికీ, వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి రహస్యంగా వివాహం చేసుకున్నారు. అయితే ఈ విషయం తెలియగానే వివాహిత కుటుంబ సభ్యులు వచ్చి గొడవ పడటంతో ఆమెను తిరిగి సొంత ఊరికి తీసుకెళ్లిపోయారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన వీరిద్దరూ కాలువలో దూకి తనువు చాలించారు.

మార్చి 24న రాత్రి చిన మావుళ్లయ్య తన అన్న కుమారుడికి ఫోన్ చేసి, రమ తన వద్దకు వచ్చిందని చెప్పాడు. తీరా అక్కడికి వెళ్లి చూసేసరికి కాలువ గట్టున వారి వస్తువులు మాత్రమే కనిపించడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, మంగళగిరి అగ్నిమాపక బృందాల గాలింపులో యువకుడి మృతదేహం బుధవారం రాత్రి లభ్యమవ్వగా, రమ కూడా ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె కోసం గాలించగా.. చేబ్రోలు పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కాలువ వద్ద ఆమె మృతదేహం గురువారం లభ్యమయింది. ఇన్ స్టాలో ఏర్పడిన పరిచయం, క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఒక తల్లికి పుత్రశోకాన్ని మిగిలిస్తే, ఇద్దరు పసిపిల్లలను తల్లి లేని అనాథలను చేశాయి. ఈ ఘటన స్థానికంగా పెను కలకలం రేపింది.

## మైనర్ బాలికకు ఇన్‌స్టాలో వేధింపులు.. పోక్సో, కిడ్నాప్ కేసు నమోదు..



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కోణతమాత్కూరు గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికకు కడప జిల్లా నందలూరు ప్రాంతానికి చెందిన రాజ్ కుమార్ (22)తో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. పరిచయం అనంతరం ఆమెను ప్రేమించమని ఒత్తిడి చేస్తూ, ఫొటోలు మార్ఫింగ్ చేస్తానని బెదిరిస్తూ వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు రాజ్ కుమార్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఇక, ఈ నెల 15వ తేదీన మైనర్ బాలికను మాయమాటలు చెప్పి నందిగామ నుండి బైక్‌పై తీసుకెళ్లాడు రాజ్ కుమార్, బాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు నందిగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాలిక తనతోపాటు తీసుకెళ్లిన ట్యాబ్ ద్వారా లొకేషన్ ఆధారంగా పోలీసులు రాజంపేట సమీపంలోని చిట్వేల్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. దీంతో బాలిక బంధువులు వెళ్లి రాజ్ కుమార్‌ను, బాలికను తీసుకుని నందిగామ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు రాజ్ కుమార్ తల్లిదండ్రులను పిలిపించి అతన్ని పంపించినట్లు సమాచారం. కానీ, ఇటీవల మళ్లీ రెండు రోజులుగా రాజ్ కుమార్ బాలికకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతూ, ఫొటోలు మార్ఫింగ్ చేస్తానని హెచ్చరిస్తున్నట్లు బాలిక తండ్రి షేక్ సిలార్ సాహెబ్ మరోసారి ఫిర్యాదు చేశారు.

## కుట్ర ఉన్నట్లుగా అనిపిస్తోంది: ఆకివీడు ఘటనపై పవన్ కల్యాణ్ స్పందన




ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకొనే శ్రీరామ నవమి రోజున, ఆకివీడులో రామాలయానికి పూజలో పాల్గొనేందుకు వెళ్లిన శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజుపై, ఆయన అనుచరులపై, జనసేన నాయకులపై కొంతమంది వ్యక్తులు ఆయుధాలతో దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'పండుగ రోజు, ఆలయం దగ్గర ఈ దాడి జరగడం వెనుక కుట్ర కోణం ఉన్నట్లుగా అనిపిస్తోంది. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించి, దాడి వెనుక ఎవరున్నారో విచారణ జరిపి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలి అని పోలీస్ శాఖకు సూచిస్తున్నాను. ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అసలు ఏమైందంటే..?

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు రామాలయం వద్ద తనపై హత్యాయత్నం జరిగిందని, ఘటన కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు డిమాండ్ చేశారు. ఆకివీడు రామాలయాన్ని ఓ వర్గం వ్యతిరేకిస్తోందని, ఆ విషయంలో ఎప్పటి నుంచో వివాదం ఉందని తెలిపారు. అయితే వారంతా హిందువులేనని, కానీ వేరే మతం పేరుతో కొనసాగుతున్నారని చెప్పారు. అందువల్లే అక్కడ రామాలయాన్ని వద్దని, కనీసం శుభ్రం చేసినా వాళ్లు ఒప్పుకోవడం లేదని తెలిపారు.

## జనసేన కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకుంటా: హర్ష వీణ సంచలన ప్రకటన



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): తనకు ఆత్మహత్యే శరణ్యమని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు హర్ష వీణ అన్నారు. ప్రేమ పేరుతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనకు అన్యాయం చేశారని, ఇప్పటికైనా న్యాయం చేయాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హర్ష వీణ హెచ్చరించారు. తనకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదని, బాధితురాలు అయిన తాను మాత్రం జనాల్లో తిరగలేకపోతున్నానని చెప్పారు. కానీ అరవ శ్రీధర్ మాత్రం ఏమీ మోసం చేయనట్లు ప్రజల్లో తిరుగుతున్నారని హర్ష వీణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉమ్రా పేరుతో నిలువు దోపిడీ :4 కోట్లతో పాతబస్తీ కిలాడీ పరార్!



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఆధ్యాత్మిక యాత్ర పేరుతో సామాన్యులను ఓ ముఠా నిలువునా ముంచేసింది. పవిత్ర ఉమ్రా యాత్రకు పంపిస్తామంటూ నమ్మబలికి అమాయక భక్తుల నుంచి ఓ వ్యక్తి భారీగా వసూళ్లకు పాల్పడ్డాడు. తక్కువ ధరకే యాత్ర చేయిస్తామని ఆశ చూపారు. పుణ్యం దక్కుతుందని భావించిన వందలాది మంది బాధితులు ఆ కిలాడీని నమ్మి తమ కష్టార్జితాన్ని సమర్పించేసుకున్నారు. ఈ ఘటన కర్నూలు పాతబస్తీలో జరిగింది.

కోట్లలో వసూళ్లు.. వెయ్యి మంది బాధితులు

పాత బస్తీకి చెందిన వ్యక్తి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోనిలోనూ ఉమ్రా యాత్ర ప్రచారం చేశారు. ఒక్కొక్కరి నుంచి సుమారు రూ. 40 వేలు చొప్పున దాదాపు వెయ్యి మంది నుంచి ఏకంగా రూ. 4 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. యాత్ర తేదీ దగ్గరపడుతున్నా ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో అనుమానం వచ్చిన బాధితులు ఆయన్ను నిలదీశారు.

కటకటాల్లోకి నిందితుడు

మాయమాటలతో కాలయాపన చేస్తూ ముఖం చాటేస్తున్న నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు విచారణ జరుపుతున్నారు. పవిత్రమైన యాత్ర పేరుతో ఇంత పెద్ద ఎత్తున మోసానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో ఈ ముఠా వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## జంట హత్యల కేసులో బెయిల్.. జైలు నుంచి పిన్నెల్లి రిలీజ్



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో జంట హత్యలు జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డికి గురువారం బెయిల్ మంజూరు అయింది. దీంతో శుక్రవారం గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆరో నిందితుడిగా (ఏ-6) ఉన్న ఆయనకు కోర్టు ఆదేశాల మేరకు బెయిల్ ప్రక్రియ పూర్తి కావడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు.

జైలు ద్వారం వద్ద పూల వర్షం

అయితే వెంకట్రామిరెడ్డి విడుదల నేపథ్యంలో గుంటూరు జైలు వద్ద భారీగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జైలు ద్వారం వద్ద ఆయన బయటకు రాగానే పూల వర్షం కురిపించారు. వెంకట్రామిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. కాగా రాష్ట్రంలో కొంతకాలంగా జంట హత్యల కేసు రాజకీయంగా పెను దుమారం రేపింది. పిన్నెల్లి సోదరుల అరెస్టులు మాచర్ల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పుడు వెంకట్రామిరెడ్డికి బెయిల్ లభించి విడుదలవ్వడంతో పార్టీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది.

## గుంటూరులో ఘోర రోడ్డు ప్రమాదం.. దంపతులు స్పాట్ డెడ్



ఏపీ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): గుంటూరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళగిరి సమీపం చినకాకాని మురుగన్ హోటల్ వద్ద టాటా ఏసీ ఆటో- బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. అయితే ప్రమాదం జరిగిన తీరు అత్యంత భయానకంగా ఉండటంతో అక్కడికక్కడే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# మలుపుల వద్ద అతివేగం వద్దు

## -వాహనదారులకు సీఐ రఘుకుమార్ సూచన



వికారాబాద్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఫిబ్రవరి నెలలో బుగ్గరామేశ్వరం ఆలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి చెందిన ఘటనను దృష్టిలో ఉంచుకుని, ఫారెస్ట్ ప్రాంతంలోని డీప్ మలుపుల వద్ద వాహనాల వేగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వికారాబాద్ సీఐ రఘుకుమార్ తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు మధ్యలో బొల్లార్డ్స్ ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని తగ్గించే చర్యలు అమలు చేస్తున్నామని చెప్పారు. మలుపుల వద్ద ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరమని, ఎదుటి వాహనం కనిపించకముందే ఓవర్‌టేక్ చేయకూడదని సూచించారు. అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొంటూ, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సీఐ రఘుకుమార్ కోరారు.

# పెద్దవేంకటాపూర్ గ్రామంలో తాగునీటి కోసం బోరు త్రవ్వకాలు



ములుగు, 27 మార్చి (క్రాంతి న్యూస్): చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దవేంకటాపురం ప్రాంతంలో క్రిస్టియన్ సంస్థ ఆధ్వర్యంలో బోరు త్రవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని స్థానిక యువకుడు చేల వినయ్ కుమార్ పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ బోరు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. బోరు త్రవ్వకాలు పూర్తయ్యిన అనంతరం గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని కోరుతున్నారు.

# వంజరపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



సంగెం, 27 మార్చి (క్రాంతి న్యూస్): వంజరపల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులు శ్రీరాముడిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్తాల చందర్రావు, కౌడగాని సారంగం, కుస సంపత్, కౌడగాని చిన్న శంకర్రావు, బోరగాని మల్లేశం, ఎరుకల బొంది రెడ్డి, రవీందర్, రంజిత్ గ్రామ పెద్దలు, యువత కలిసి ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాలను పంపిణీ

# మచ్చాపూర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





గీసుకొండ, 27 మార్చి (క్రాంతి న్యూస్): మచ్చాపూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాముడి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలను గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వారి చొరవతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, భక్తి ఉత్సాహం ఉట్టిపడింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం ద్వారా సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ యొక్క వేడుకలకు నరిశెట్టి నరేందర్, ఎద్దు శ్రీను, అర్షం యాకయ్య, లక్కరాములు, మెట్టుపల్లి చంద్రమౌళి, మత్రి రమేష్, కుమార్, సాంబమూర్తి, బిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ




కూకట్ పల్లి, 27 మార్చి (క్రాంతి న్యూస్): శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బగ్ అమీర్ లోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయ సమీపంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర బీసీ నాయకుల జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు తెల్ల సుశీల ఆనందరావు జ్ఞాపకార్థం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పానకం పంచడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర, రమణ పంతులు చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతు అధర్మాన్ని నిర్మూలించి ధర్మాన్ని స్థాపించిన శ్రీరాముడి పవిత్ర జన్మదినం మనందరికీ ఆనందోత్సవం ఆదర్శవంతమైన కుమారుడిగా సర్వగుణ సంపన్నుడైన భర్తగా కుటుంబ విలువలకు మార్గదర్శకుడిగా శ్రీరాముడు మనందరికీ యుగయుగాలుగా మనకు ఆదర్శప్రాయుడు ఆ దివ్య దంపతుల ఆశీస్సులు శేర్లింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ డివిజన్ బగ్ అమీర్ ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఇంటా సుఖసంతోషాలు సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందిరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత్ సతీష్ కుమార్, బగ్ అమీర్ అధ్యక్షులు అల్లం మహేష్ కుమార్, దండే ప్రభు, అల్లం వెంకట్రావు, కొట్టే వేణు, శివ నాయుడు, కొట్టే మహేష్, శ్రీనివాస్ గుప్తా, గన్న రమేష్, శ్రీనివాస్ నాయుడు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రాములోరి కల్యాణం వాడవాడలో కళ్యాణ నిర్వహించిన భక్తులు



సూర్యాపేట, 27 మార్చి (క్రాంతి న్యూస్): జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు, కన్నుల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత బజన మందిరంలో 74వ వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారాం స్వామి అమ్మవార్లను ప్రత్యేక,మండపంపై పట్టు వస్త్రాలతో అలంకరించి వేదమంత్రాలు నడుమ వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హెురెత్తించారు. కళ్యాణం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ధరూరీ సింగారాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పుగల్ లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



జాఫర్గఢ్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఉప్పుగల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని హనుమండ్ల దేవస్థాన ప్రాంగణం పచ్చని పందిరులతో అలంకరించి,భక్తిశ్రద్ధల మధ్య ఈ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.పూజారి వేద మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా,ఆ ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను ఆకట్టుకుంది.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు,ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సీతారాముల కల్యాణ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.



# అల్వాల లో శ్రీ రామనామ జపంతో శ్రీరామ నవమి వేడుకలు

## అత్యంత వైభవంగా సీతారాములకళ్యాణం

## కిటకిటలాడిన దేవాలయం





వనపర్తి, 27 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఊరు వాడ ఎక్కడ చూసినా శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరుపుకున్నారు. పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని కృష్ణ రెడ్డి,రాజాశేఖర్ రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టారు ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద విచారణ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి సంవత్సరం క్షేత్ర శుద్ధ నోము రోజు కేత్రాయుగంలో దశరథ కౌసల్యులకు శ్రీరాములు జన్మించిన పవిత్రమైన ఈ దినం కాబట్టి సీతారాముల కళ్యాణం వసంత నవరాత్రి ఉత్సవాలను ప్రతి రామాలయాలలో నిర్వహించారు.సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో గ్రామ ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధల మధ్య మహిళలు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమహేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ సుజాత భీమ్మన్న యాదవ్,మాజీఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,శ్రీనువాస్ యాదవ్,లక్ష్మి కాంత్ రెడ్డి,రవి గౌడ్,రామచంద్రరెడ్డి,నాగన్న యాదవ్,జానకి రాంరెడ్డి,గ్రామ పెద్దలు,మహిళాలు, యువకులు తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం




గీసుకొండ, 27 మార్చి (క్రాంతి న్యూస్): కొమ్మాల గ్రామంలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారామ చంద్రస్వాముల కళ్యాణ మహోత్సవం భక్తి, ఆనందాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు, గీసుగొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్, అల్లం మర్రెడ్డి హాజరై స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రహరీ గోడ, గచ్చు మరియు కలరింగ్ పనులకు దాతలుగా నిలిచిన అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ తరపున అల్లం స్వప్న దేవి అల్లం బాలకిషోర్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వీరగోని రాజ్ కుమార్, రడం భరత్ మాట్లాడుతూ కొమ్మాల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను ఇంత వైభవంగా నిర్వహించడంలో అల్లం బాలకిషోర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఆలయ అభివృద్ధి కోసం మూడు లక్షల ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి సేవా భావం పరకాల నియోజకవర్గం అంతటా విస్తరించాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ మాట్లాడుతూ ఆలయ ప్రహరీ గోడ, గచ్చు, కలరింగ్ పనులకు సహకరించిన అల్లం స్వప్న దేవి బాలకిషోర్ రెడ్డి కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వీరాటి రవీందర్ రెడ్డి గ్రామ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరామనవమి పండగ సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం కాలనీ కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్, 27 మార్చి (క్రాంతి న్యూస్): సూరారం 129 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా ఆ మర్యాద పురుషోత్తముడు రఘుకుల దాముడు సర్వోత్తముడు ఏ పేరు తో కొలచిన పలికే ఇనవంశక రామ సీతారాముల కల్యాణోత్సవం ఎంతో కనుల పండుగ జరిగింది ఈ శుభ సందర్భంగా మానవాళి కి ఆయురారోగ్యాల తో సుఖ సంతోషాలతో అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక కళ్యాణ మహోత్సవం నిర్వహించి వచ్చిన వారికి అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సదానందం, విశ్వకర్మ కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, నరసింహ, సమిరెడ్డి, వాసు గుప్తా,వీరబాబు, వెంకట్ రాములు, రాజు, బాలకృష్ణారెడ్డి,సందీప్, తిరుపతిరెడ్డి,మురళి,కిరణ్ జిల్లాని, లక్ష్మణ చారి, నారాయణరెడ్డి,, డేవిడ్, బాబు దుర్గాప్రసాద్, విశ్వకర్మ కాలనీ ఆడపడుచులు భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# జుట్టు రాలే సమస్య ఉన్నవారు ఎలాంటి వైద్య పరీక్షలను చేయించుకోవాలి..?



హెల్త్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): జుట్టు రాలడం సాధారణంగా సౌందర్య సాధనాలను ఎక్కువగా వాడడం వల్ల జరుగుతుందని చాలా మంది భావించినప్పటికీ, వైద్య నిపుణుల ప్రకారం ఇది శరీరంలో ఉన్న పోషక లోపాలు, హార్మోన్ అసమతుల్యతలు లేదా ఆటోఇమ్యూన్ వ్యాధుల సంకేతంగా ఉండొచ్చు. జుట్టు పలుచబడటం లేదా తరచుగా రాలిపోవడం వంటి సమస్యలు ఉన్నప్పుడు, కొన్ని రక్తపరీక్షలు అసలు కారణాన్ని గుర్తించడంలో సహాయపడతాయని చర్మ వైద్యులు చెబుతున్నారు. జుట్టు రాలే సమస్యతో బాధపడే వారు కొన్ని ముఖ్యమైన ల్యాబ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని వైద్యులు తెలియజేస్తున్నారు. ఈ పరీక్షలు పోషక స్థితి, హార్మోన్ల సమతుల్యత, అలాగే ఇతర అంతర్గత ఆరోగ్య సమస్యలపై కీలక సమాచారం అందిస్తాయి. జుట్టురాలే సమస్యతో బాధపడే వారు చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షల గురించి వైద్యుల మాటల్లో ఇప్పుడు తెలుసుకుందాం.

సీరమ్ ఫెరిటిన్, విటమిన్ బి12 టెస్టులు..

ఈ పరీక్షల్లో ముఖ్యంగా సీరమ్ ఫెరిటిన్ స్థాయిలను పరిశీలిస్తారు. ఇది శరీరంలో ఐరన్ నిల్వలను తెలియజేస్తుంది. భారతీయుల్లో దీర్ఘకాలంగా జుట్టు రాలడానికి తక్కువ ఫెరిటిన్ ఒక ప్రధాన కారణమని వైద్యులు పేర్కొంటున్నారు. ఐరన్ లోపం వల్ల జుట్టు పెరుగుదల చక్రంలో అంతరాయం ఏర్పడి, హెయిర్ ఫాలికల్స్ ముందుగానే షెడింగ్ దశలోకి వెళ్లే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అలాగే విటమిన్ బి12 పరీక్ష కూడా అత్యంత ముఖ్యమైనది. ఈ విటమిన్ తక్కువగా ఉంటే తల మొత్తం మీద జుట్టు పలుచబడటం కనిపించవచ్చు. అలాగే చర్మంపై రంగు మార్పులు, తక్కువ వయస్సులోనే జుట్టు తెల్లబడటం వంటి సమస్యలు కూడా కలుగుతాయి. ఇక హార్మోన్ అసమతుల్యతను గుర్తించడానికి ఐఎజూూ స్థాయిలను కూడా కొన్నిసార్లు పరీక్షిస్తారు. ఈ హార్మోన్ స్థాయి ఎక్కువగా ఉంటే మహిళల శరీరంలో పురుష హార్మోన్లు పెరిగినట్లుగా భావిస్తారు. ఇది మొటిమలు పెరగడానికి, జుట్టు పలుచబడడానికి దారితీస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

ఏఎన్ఏ, సీరమ్ కార్టిసాల్ టెస్టులు..

అలాగే జుట్టు రాలడానికి స్పష్టమైన కారణం కనిపించనప్పుడు, ANA (అంటీ-న్యూక్లియర్ యాంటీబాడీ) పరీక్షను సూచిస్తారు. ఈ పరీక్ష ద్వారా ఆటోఇమ్యూన్ వ్యాధులను గుర్తించవచ్చు. ఈ రకాల వ్యాధుల్లో శరీర రోగనిరోధక వ్యవస్థ తానే తన కణజాలాలపై దాడి చేస్తుంది. దీనివల్ల జుట్టు రాలడం, చర్మంపై రంగు మార్పులు వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అదే విధంగా, ఒత్తిడి ప్రభావాన్ని అంచనా వేయడానికి సీరమ్ కార్టిసాల్ పరీక్షను కూడా ఉపయోగిస్తారు. స్ట్రెస్ కారణంగా కార్టిసాల్ హార్మోన్ అధికంగా విడుదలవుతుంది. ఇది ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉంటే మొటిమలు పెరగడం, జుట్టు పలుచబడటం వంటి సమస్యలు తీవ్రం కావచ్చు.

సీరమ్ అల్బుమిన్ టెస్టు..

వీటితో పాటు పోషకాహార లోపం కూడా జుట్టు రాలడంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే సీరమ్ ఆల్బుమిన్ పరీక్ష ద్వారా శరీరంలోని మొత్తం ప్రోటీన్ స్థాయిని పరిశీలిస్తారు. ప్రోటీన్ తక్కువగా తీసుకోవడం లేదా శరీరం సరిగా గ్రహించకపోవడం వల్ల గోర్లు బలహీనపడటం, జుట్టు పలుచబడటం జరుగుతుంది. ఈ పరీక్షలు చేయడం ద్వారా జుట్టు రాలడానికి గల ప్రధాన కారణాన్ని తెలుసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే ప్రతి రోగికి ఒకే విధమైన పరీక్షలు అవసరం ఉండవని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలంగా జుట్టు రాలే సమస్య ఉన్నవారు తప్పనిసరిగా నిపుణుడైన చర్మ వైద్యుడిని సంప్రదించి, తమ లక్షణాల ఆధారంగా అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఈ ఆహారాలను తరచూ తీసుకుంటే క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు




హెల్త్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువతలో ఈ సమస్య వేగంగా పెరుగుతోందని, మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలే ఇందుకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు కొన్ని ఆహార పదార్థాలను సూచించారు. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని కొంతవరకు తగ్గించవచ్చని వారు తెలియజేస్తున్నారు. ఈ ఆహారాలను తీసుకోవడం ద్వారా శరీరంలో వాపు తగ్గడం, జీర్ణాశయ ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు కణాలు దెబ్బతినకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పర్పుల్ స్వీట్ పొటాటో, బ్రోకలీ, కివీ పండ్లు..

వైద్యులు సూచించిన ఆహారాల్లో పర్పుల్ స్వీట్ పొటాటో (ఊదా రంగు గడ్డలు) ముఖ్యమైనవి. ఇవి ఆంథోసయనిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపులను తగ్గించి, కణాలను నష్టం నుంచి కాపాడుతాయి. ల్యాబ్ అధ్యయనాల ప్రకారం ఇవి పెద్ద పేగు క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. అలాగే బ్రోకలీ స్ప్రౌట్స్, మైక్రోగ్రీన్స్‌ను కూడా తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని డిటాక్స్, యాంటీ ఆక్సిడెంట్ వ్యవస్థలను చురుకుగా చేస్తుంది. సాధారణ బ్రోకలీతో పోలిస్తే వీటిలో ఈ పోషకాలు 20 నుంచి 100 రెట్లు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా కివీ పండ్లు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. వీటిలో విటమిన్ సి, ఫైబర్, పాలీఫినాల్స్ సమృద్ధిగా ఉండటం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే డీఎన్ఏ రక్షణలో కూడా ఇవి సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో కివీ కీలక పాత్ర పోషిస్తుంది.

గ్రీన్ టీ, బీన్స్..

గ్రీన్ టీని కూడా రోజువారీ అలవాటులో భాగం చేసుకోవడం మంచిది. ఇందులో ఈజిసిజి అనే సమ్మేళనం ఉండి ట్యూమర్‌ను అణచే మార్గాలను ప్రోత్సహిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. గ్రీన్ టీ తాగే వారిలో క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక బీన్స్‌ను ఆహారంలో చేర్చుకోవడం కూడా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజుకు అవసరమైన 25 నుంచి 38 గ్రాముల ఫైబర్‌లో అధిక భాగాన్ని బీన్స్ ద్వారా పొందవచ్చు. ఫైబర్ అధికంగా తీసుకోవడం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది. ఈ ఆహారాలను తీసుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అయితే క్యాన్సర్ నివారణకు ఒక్క ఆహారం సరిపోదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. క్యాన్సర్ నివారణ అనేది ఒకే ఒక్క సూపర్ ఫుడ్ వల్ల సాధ్యం కాదని, ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాలు, ఫైబర్ ఎక్కువగా ఉండాలని, క్రమబద్ధమైన అలవాట్లు ముఖ్యమని వైద్యులు తెలియజేస్తున్నారు.



# క్రీడలు





## పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. సెమీస్ బెర్త్ ఖాయం




స్పోర్ట్స్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): సౌత్ ఏసియన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్(శాఫ్) అండర్-20 చాంపియన్‌షిప్ టోర్నీలో భారత్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. మాల్దీవులులో గురువారం జరిగిన తమ తొలి గ్రూపు మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను మట్టికరిపించింది. ఏకపక్షంగా సాగిన గేములో భారత్ 3-0 తేడాతో విజయం సాధించింది. ఈ విక్టరీతో భారత జట్టు సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. మరోవైపు పాక్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అయ్యింది. గేము ఆరంభం నుంచి చివరి వరకూ ఇండియాదే ఆధిపత్యం. 3వ నిమిషంలోనే విశాల్ యాదవ్ జట్టుకు తొలి గోల్ అందించాడు. అనంతరం పాక్ జట్టుకు కాస్త పుంజుకున్నట్టు కనిపించింది. గోల్ చేసే అవకాశాలు కూడా వచ్చాయి. కానీ, భారత గోల్ కీపర్ సురాజ్ సింగ్ గోల్ పోస్టు ముందు అడ్డుగా నిలబడి పాక్ వ్యూహాలను తిప్పికొట్టాడు. సెకండాఫ్‌లో భారత ప్లేయర్ ఒమాంగ్ దోడమ్ అదరగొట్టాడు. 64వ నిమిషంలో ఓ గోల్, 88వ నిమిషంలో మరో గోల్ చేశాడు. దీంతో భారత్ 3-0తో నెగ్గింది. శనివారం రెండో గ్రూపు మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

## ఆర్‌సీబీ పేరు మార్చే ఆలోచనలో కొత్త యాజమాన్యం.. నయా నేమ్ ఏంటో తెలుసా?




స్పోర్ట్స్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీ చేతులు మారిన విషయం తెలిసిందే. ఆర్‌సీబీ ఫ్రాంచైజీని ఓ శక్తివంతమైన కన్సార్టియం సొంతం చేసుకుంది. ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా, బోల్ట్ వెంచర్స్, బీఎక్స్‌పీఈ-బ్లాక్‌స్టోన్ సంస్థలు రూ.16,706 కోట్ల ధరకు కొనుగోలు చేశాయి. ఇప్పటివరకు డియాజియో ఆధీనంలో ఉన్న ఆర్‌సీబీ.. ఐపీఎల్ 2026 అనంతరం కొత్త యాజమాన్యం చేతుల్లోకి వెళ్లనుంది. అయితే ఆర్‌సీబీ పేరు మార్చే ఆలోచనలో కొత్త యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది.

ఆర్‌సీబీ కొత్త యాజమాన్యం బిర్లా గ్రూప్ జట్టు పేరును మార్చాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పేరు తమ బ్రాండ్‌కు సరిపోదని భావిస్తున్న యాజమాన్యం.. జట్టుకు కొత్త పేరు పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. రాయల్ కన్నడిగన్స్ బెంగళూరు (ఆర్‌కేబీ) పేరును పరిశీలిస్తున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. ఇదే నిజమైతే.. ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద ఐడెంటిటీ మార్పుల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్లుగా ఆర్‌సీబీ పేరుతో అభిమానుల హృదయాల్లో స్థానం సంపాదించిన ఈ ఫ్రాంచైజీకి పేరు మార్పు పెద్ద షాక్‌గా మారవచ్చు.

రాయల్ కన్నడిగన్స్ బెంగళూరు పేరుతో స్థానిక గుర్తింపును పెంచాలని కొత్త యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన అభిమానులను మరింత దగ్గర చేసుకునే ప్రయత్నం అని కొందరు అంటున్నారు. అయితే ఇప్పటివరకు ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడలేదు. కేవలం సోషల్ మీడియాలో వార్తలు మాత్రమే వినిపిస్తున్నాయి. జట్టు పేరు మారుతుందా? లేదా? అన్నదానిపై క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన కోసం వేచి చూడాల్సిందే. ఏదేమైనా.. ఆర్‌సీబీ పేరు మార్పు వార్తలు ఐపీఎల్ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి.

## పాక్ లీగ్ మొత్తం కలిపినా ఆర్సీబీ విలువకు సరిపోదు.. లెక్కలు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే!




స్పోర్ట్స్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): గురువారం పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభమైంది. మొదటి రోజే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇజ్జత్ మొత్తం తీసుకుంది. తొలి రోజు పలు కారణాల వల్ల వైట్ బాల్ కాస్త పింక్ బాల్‌గా మారిపోయింది. ఈ అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇక లాహోర్‌లోని గద్దాఫీ స్టేడియంలో ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్ ప్రారంభమైంది. షహీన్ అఫ్రిది సారథ్యంలోని లాహోర్ ఖలందర్స్ జట్టు, మార్నస్ లాబుషేన్ సారథ్యంలోని హైదరాబాద్ కింగ్స్‌మెన్‌ను 69 పరుగుల తేడాతో ఓడించింది. మరోవైపు.. రేపు ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)- పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తావన వచ్చింది. ఈ రెండింటీ నెటిజన్లు పోలుస్తున్నాయి. ఈ అంశంపై ఇప్పుడు చర్చిద్దాం.. సింపుల్‌గా చెప్పాలంటే మ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి చేయడానికి డబ్బుల ప్రాధాన్యత గురించి తెలిసిందే. బీసీసీ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డబ్బుల విషయంలో చాలా వెనుకబడి ఉంది. ఇక ప్లేయర్స్ విషయంలోనూ భారత్ ముందుంది. ఇక ఐపీఎల్ విషయానికి వస్తే ఒక్క రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ. 16,700 కోట్లు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోని మొత్తం 8 జట్ల ఫ్రాంచైజీల విలువ కేవలం పి కే ఆర్ 882 కోట్ల పాకిస్థాన్ రూపాయలు. ఇక ఐపీఎల్ విషయానికి వస్తే.. ఐపీఎల్ మొత్తం 10 ఫ్రాంచైజీల ఉమ్మడి విలువ సుమారు 11.5 బిలియన్ల (దాదాపు 96,000 కోట్లు) పైమాటే ఉంటుంది. ఈ లెక్కలు విన్నాక "బాప్ బాప్ హోతాహై.. బేటా బేటా హోతాహై" అనే డైలాగ్ గుర్తుకు వస్తుంది.

## ఆర్‌సీబీకి బిగ్ షాక్.. సీజన్ మొత్తానికి ఆ స్టార్ పేసర్ దూరం




స్పోర్ట్స్ న్యూస్, 27 మార్చి (క్రాంతి న్యూస్): : ఐపీఎల్ సీజన్‌కు ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ నువాన్ తుషారా టోర్నమెంట్ మొత్తానికి దూరమవ్వనున్నాడు. ఇప్పటికే జోష్ హేజిల్‌వుడ్ భాగస్వామ్యంపై అనిశ్చితి నెలకొంది. ఈ తరుణంలో ఫ్రాంచైజీకి మరో చేదు వార్త వచ్చింది. తాజాగా గాయపడిన ఆటగాళ్ల జాబితాలో తుషారా చేరడంతో మరో దెబ్బ తగిలింది. గత సీజన్‌లో ఈ శ్రీలంక పేసర్‌ను ఆర్‌సీబీ 1.6 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. లీగ్ రెండవ దశ నాటికి హేజిల్‌వుడ్ కోలుకుంటాడని భావిస్తుండగా, తుషారాకు శ్రీలంక క్రికెట్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ లభించకపోవడంతో అతను ప్రస్తుతానికి జట్టుకు దూరమయ్యాడు. ఇక ఇద్దరు కీలక ఫాస్ట్ బౌలర్లు లేకుండానే ఆర్‌సీబీ బరిలోకి దిగనుంది.

శ్రీలంక మీడియా సంస్థ న్యూస్‌వైర్ నివేదిక ప్రకారం.. తుషారకు ప్రస్తుతం ఎలాంటి గాయం లేనప్పటికీ.. శ్రీలంక క్రికెట్ అతనికి ఎన్‌ఓసి ఇవ్వడానికి నిరాకరించింది. అతని ఫిట్‌నెస్ ఆశించిన స్థాయిలో లేదని బోర్డు భావిస్తోంది. బోర్డు నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన దుష్మంత చమీర, పాతుమ్ నిస్సంక వంటి ఆటగాళ్లకు మాత్రమే క్లియరెన్స్ ఇచ్చారు. తుషార మాత్రమే కాదు, జట్టులోని మరో ప్రధాన బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ సైతం ఐపీఎల్ మొదటి దశకు దూరం కానున్నాడు. దీంతో ఆర్సీబీ బౌలింగ్‌పై ఆందోళన మొదలైంది. మరోవైపు.. యశ్ దయాల్ వ్యక్తిగత కారణాలతో ఈ సీజన్ నుంచి తప్పుకున్నాడు. బౌలింగ్ విభాగంలో కీలక ఆటగాళ్లు లేకపోయినా, రాజత్ పాటిదార్ సారథ్యంలోని ఆర్‌సీబీ.. రాసిఖ్ దార్, అభినందన్ సింగ్ వంటి దేశీ ఆటగాళ్లతో తమ టైటిల్ వేటను మొదలుపెట్టనుంది.

# సినిమా న్యూస్



## పెళ్లిపై బిగ్ ట్విస్ట్ ఇచ్చిన సాయి పల్లవి



టాలీవుడ్ నేచురల్ బ్యూటీ సాయి పల్లవి ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది. అమరన్, తండేల్ వంటి చిత్రాలతో భారీ హిట్లు అందుకున్న ఈ భామ, ఇప్పుడు బాలీవుడ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రామాయణ'లో సీతగా నటిస్తోంది. అయితే, కెరీర్ పరంగా ఎంతో ఎత్తులో ఉన్న సాయి పల్లవి, తన వ్యక్తిగత జీవితం, పెళ్లిపై చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయి పల్లవికి పెళ్లి గురించి ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె స్పందిస్తూ.. "నాకు పెళ్లిపై పెద్దగా మంచి అభిప్రాయం లేదు. విచిత్రం ఏంటంటే, పెళ్లైన వాళ్లే నన్ను పెళ్లి చేసుకోవద్దని చెబుతున్నారు. అందుకే ప్రస్తుతానికి నాకు ఆ ఆలోచన లేదు. నా పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉంది. నేను ఇప్పుడు సింగిల్‌గానే చాలా ప్రశాంతంగా ఉన్నాను" అని కుండబద్దలు కొట్టింది. ఈ మాటలు విన్న నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. మరికొందరు అయితే షాక్ అవుతున్నారు.

ఇదే ఇంటర్వ్యూలో సాయి పల్లవి ఓ షాకింగ్ విషయాన్ని కూడా బయటపెట్టింది. "ఒకవేళ నేను అర్థరాత్రి పూట ఏమీ తినకుండా ఏడుస్తూ కూర్చుంటే.. కేవలం మా అమ్మ మాత్రమే నాతో అలా కూర్చుంటుంది, ఇంకెవరూ కూర్చోలేరు" అని ఎమోషనల్ అయ్యింది. సాయి పల్లవికి ఇలా అర్థరాత్రి పూట ఏడుస్తూ కూర్చునే అలవాటు ఉందన్న విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. "ఇంత సక్సెస్‌లో ఉండి కూడా ఆమె మనసులో ఏదో బాధ ఉందా?" అని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సాయి పల్లవి చేతిలో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్‌తో 'ఏక్ దిన్' చిత్రంతో పాటు, నితీష్ తివారీ దర్శకత్వంలో వస్తున్న 'రామాయణ' మూవీలో సీత పాత్ర పోషిస్తోంది. వీటితో పాటు తమిళంలో ధనుష్ సరసన కూడా ఒక సినిమాకు సైన్ చేసినట్లు సమాచారం. పెళ్లిపై ఆసక్తి లేదని చెప్పిన ఈ ముద్దుగుమ్మ, సినిమాలతో మాత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే ఉంది. ప్రేక్షకులను మైమరిపిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది.

## బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి తేదీ ఫిక్స్



టాలీవుడ్‌లో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. యంగ్ హీరోలు వరుసగా బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తూ ప్రేమించిన వారితో ఏడడుగులు వేస్తున్నారు. ఇటీవల విజయ్, దేవరకొండ, రష్మిక ప్రేమ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే అల్లు శిరీష్ కూడా తన ప్రియురాలు నయనిక పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. ఇక ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన ప్రియురాలు కావ్యను త్వరలోనే పెళ్లాడబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల ఆయన కావ్యను సోషల్ మీడియాలో పరిచయం చేయడంతో అది నిశ్చితార్థం అని అందరూ భావించారు. కానీ, అది కేవలం పరిచయం మాత్రమేనని, అసలైన వేడుకలు ఇప్పుడే మొదలవ్వబోతున్నాయని క్లారిటీ ఇచ్చారు. తాజా సమాచారం ప్రకారం, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ - కావ్యల నిశ్చితార్థం ఏప్రిల్ 5న ఘనంగా జరగనుంది. ఆ వెంటనే ఏప్రిల్ 29న వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారని టాక్.

అయితే, టాలీవుడ్ సెలబ్రిటీలందరూ విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ అంటూ హంగామా చేస్తుంటే, సాయి శ్రీనివాస్ మాత్రం అందుకు భిన్నంగా తిరుపతిలో చాలా సింపుల్‌గా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక తిరుపతిలో పెళ్లి ముగిసిన తర్వాత, మే 1న హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం ఒక భారీ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సినీ ఇండస్ట్రీలోని పెద్దలందరినీ ఈ వేడుకకు ఆహ్వానించనున్నారట. నిన్న మొన్నటి వరకు విజయ్ దేవరకొండ, అల్లు శిరీష్ పెళ్లిళ్ల ముచ్చట్లతో బిజీగా ఉన్న నెటిజన్లు, ఇప్పుడు సాయి శ్రీనివాస్ పెళ్లి వార్త విని "ఇదేం సడెన్ ట్విస్ట్ సామీ!" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బెల్లంకొండ వారసుడు కూడా ఒక ఇంటివాడు కాబోతుండటంతో బెల్లంకొండ అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## షూటింగ్ సెట్స్‌లో మార్పు రావాల్సిందే




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తాజాగా చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులు, వారి కెరీర్ ఎదుగుదలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, సినిమా రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఎంతో ధైర్యంగా ఎత్తిచూపారు. పరిశ్రమలో మహిళలు ప్రతి చిన్న గుర్తింపు కోసం పురుషుల కంటే రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని సమంత ఆవేదన వ్యక్తం చేశారు. "మనం ఇతరుల సౌకర్యం కోసం మన షెడ్యూల్స్‌ని, మన అభిప్రాయాలను, మన ఆశయాలను నిరంతరం మార్చుకుంటాం. ఇది ఒక త్యాగం అని కూడా గుర్తించలేనంతగా మనం దీనికి అలవాటు పడిపోయాం. ఒకే పరిస్థితిలో పురుషుల కంటే మహిళలు పది రెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని మీకు తెలుసా? ఇక చాలు.. ఆపండి. మీరు కష్టపడి సంపాదించుకున్న గౌరవాన్ని అనుభవించే హక్కు మీకు ఉంది. అంబిషన్ అనేది క్యారెక్టర్‌లో లోపం కాదు.. అది మీ బలం" అని ఆమె స్పష్టం చేశారు. అలాగే సినిమా ప్రపంచంలో భవిష్యత్తు ఎలా ఉండాలో సమంత తన ఆలోచనలను పంచుకున్నారు.

లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఒక రిస్క్ లాగానో లేదా ఒక ప్రత్యేక కేటగిరీ లాగానో చూడటం ఆపి, వాటిని కేవలం కథలు అని పిలిచే రోజు రావాలని ఆమె కోరారు. తెరపై మహిళలు కేవలం హీరోకి ధైర్యం చెప్పడానికో లేదా ఒకరి భార్యగానో పరిమితం కాకుండా, నిజ జీవితంలో ఉండే మహిళల్లాగే క్లిష్టమైన మనస్తత్వంతో ఉండాలని అన్నారు. షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత గురించి అప్పుడప్పుడు చర్చించడం కాదు, అది ఈ పరిశ్రమకు ఒక ప్రాథమిక పునాదిలా మారాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట సంచలనంగా మారాయి. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం సామ్ తన తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. 'ఓ బేబీ' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకురాలు నందిని రెడ్డితో కలిసి చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. దీనితో పాటు రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'రక్త బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్' అనే భారీ ప్రాజెక్టులోనూ ఆమె నటిస్తున్నారు.

## గ్లోబల్ స్టార్ బర్త్ డే స్పెషల్

### అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్న 'పెద్ది' గ్లింప్స్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేడు చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిత్ర యూనిట్ విడుదల చేసిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ సినిమాలో చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ గ్లింప్స్‌లో రామ్ చరణ్ తన బాడీని మలిచిన తీరు అద్భుతంగా ఉంది. కఠినమైన కసరత్తులు చేస్తూ, సిక్స్ ప్యాక్ బాడీతో ఆయన కనిపిస్తున్న విజువల్స్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా హనుమాన్ చేతిలోఉండే గద పట్టుకుని శత్రువులను వేటాడుతున్న తీరు చూస్తుంటే, ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో అర్థమవుతోంది. ఇక ఈ వీడియోలో వినిపిస్తున్న డైలాగ్స్ మూవీపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి.

" కుస్తీ అంటే బంతితో బ్యాటుకు ఎదురేళ్లు ఆట కాదురా.. ప్రాణంతో చావుకు ఎదురెళ్లే ఆట.. ఆటే నా పొగరు" అని చరణ్ తనదైన యాసలో చెప్పడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. అలాగే శత్రువులను హెచ్చరిస్తూ.. "ఇప్పుడు సెప్పు.. ఉంటావా.. పోతావా?" అని చెప్పే డైలాగ్ థియేటర్లలో విజిల్స్ వేయించేలా ఉంది. చరణ్ వాయిస్ బేస్, ఆటిట్యూడ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. గ్లింప్స్‌లో వినిపిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విజువల్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. బుచ్చిబాబు సనా తన మొదటి సినిమా 'ఉప్పెన'తోనే తన మార్క్ చూపించారు. ఇక ఇప్పుడు 'పెద్ది'తో చరణ్‌ను ఒక పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామాలో చూపించబోతున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ కథలో చరణ్ ఒక అథ్లెట్‌గా కనిపించబోతున్నారని సమాచారం. నేడు విడుదలైన ఈ చిన్న వీడియోతోనే సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com